


# లిమిటెడ్ ఛాన్సెస్

## ఎం. ఆర్. రాజ్జీ

"ఒరే పృథ్వీ! రేపు ఒక్కరోజు సెలవుచీటీ మీ మేనేజర్ మొహాన కొట్టేసి, యింటి కొచ్చేయిరా... నా దసలే మ్యారేజ్ అండ్ బాచిలర్ ప్రాబ్లం..." అరగంటసేపు నాన్ స్టాప్‌గా, సారధి బ్రతిమిలాడే సీన్‌ని కంటిన్యూ చేసేసరికి... వస్తాననలేక తప్పలేదు పృథ్వీకి.

## తేలు కుట్టిన దొంగలు

"సరేరా... విషయమేంటి?"

"టి.వి.లో మహాభారత్ అంతా చూసి ముఖే ష్ఖన్నా ఎవరంటే ఏం చెప్పగలన్రా... రేపు నాకు పెళ్లి చూపులు... ఛ. .. ఛ...మనం పెళ్లి చూపులకు వెళ్తున్నాం... అమ్మాయి కుందనపు బొమ్మట... మద్రాస్‌లో సెటిల్డ్ అమ్మాయి తండ్రి. ఇక్కడ వాళ్ల బాబాయ్ యింటికి వచ్చింది. అక్కడే మ్యారేజ్ లుక్స్... అదీ విషయం... "

"నేనెందుకురా... ఓ స్వీట్ ముక్కా, కప్పు కాఫీ వేస్ట్ గాడ్ని..." ఎలాగైనా ఆ ప్రోగ్రామ్‌ని తప్పించుకోవాలనే అన్నాడు పృథ్వీ.

పృథ్వీ క్యారెక్టర్ డెయిలీ సీరియల్ అంత గొప్పది. మాంచి శృంగార కళా వల్లభుడు, ఛాన్స్ దొరికితే చాలు... చేతిలో వల వుండదు కానీ, ఎవ్వడే అమ్మాయిని ఎలా వలేసి ట్రాప్‌లోకి లాగి, ముగ్గులోకి దించుదామా అనీ చూస్తూ వుంటాడు.

అమ్మాయిలను తనవైపు తిప్పకోగల నేర్పూ, ఓర్పూ పృథ్వీ స్వంతం.

"ఒరేయ్... ఏంట్రా... నా పెళ్ళి చూపు లవగానే స్టాచ్యూలా స్టిల్లిచ్చావ్... ఉన్నావా?" అడిగాడు అయోమయంగా సారథి.

"బ్రతికే వున్నా గానీ... యింతకీ నేను రేపు రాక తప్పదా?"

"తప్పదు గాక తప్పదు. ఎందుకంటే ఏ అమ్మాయి ఎలా వుంటుందో? హస్తినీ జాతి లక్షణమేమిటో, శంఖినీ సంగతేమిటో, పద్మిని పవరేమిటో తెలిసిన సకల కళావల్లభుడివి... అమ్మాయిలను సెలెక్ట్ చేయడంలో నీ టాలెంట్‌ని వుపయోగించుకుందామని.., అమ్మాయిని చూపగానే గ్రీన్‌సిగ్నల్ యిచ్చావనుకో... నాకు నిశ్చింతే... నువ్వెలా అంటే అలా..."

"సరే... రేపు మార్నింగ్ మీ యింటికొస్తా... అనవసరంగా రేపు నా అపాయింట్‌మెంట్ మిస్సవుతుందిరా..." చివరాఖరి సారిగా ఆ పెళ్లి చూపులను ఎవాయిడ్ చేయాలని అన్నాడు పృథ్వీ.

"అలాంటి అపశకునపు మాటలు శుక్రవారం పూట అనకురా... నువ్వొస్తున్నావంతే..." అంటూ పెళ్లి చూపులకు వస్తానన్న ఒట్టు పృథ్వీచేత వేయించుకొని బయల్దేరాడు సారథి.

ఆ ఒట్టు... అతడ్ని ఎలా ఎడాపెడా వాయించిందో తర్వాత కానీ అర్థం కాలేదతనికి.

* * *

పెళ్లి చూపుల తతంగం మొదలైంది.

కాఫీలు, టిఫినీలు అయిపోయాక, ఫైనల్ అట్రాక్షన్‌గా మళ్లీ ఓ రౌండ్ కాఫీలతో వచ్చింది అమ్మాయి.

తలవంచుకొని ట్రే పట్టుకొని, సారథి ముందుకు వచ్చింది.

"అబ్బాయ్... సరిగ్గా చూడు... ఆనక పెళ్లి పిల్లకు కాళ్లు వంకర, కన్ను వంకర అంటూ వంకలు పెడితే వూర్కునేది లేదు..." పెళ్లి కూతురి బాబాయ్ వార్నింగ్ లాంటి రిక్వెస్ట్ ఒకటి చేసేడు.

అమ్మాయి తలెత్తి చూసింది.

అబ్బాయి తలెత్తి చూసాడు. అతని కళ్లు మెరిసాయి. బంగారుఛాయతో మెరిసే ఒళ్లూ, అందమైన మొహం, కాఫీ యివ్వడానికి వంగినపుడు మడతలు పడిన నడుం... ఆ నడుమును గిల్లి, ముద్దు పెట్టుకోవాలన్న టెంప్టేషనూ...

వెంటనే పృథ్వీవైపు తిరిగి అతని తేపగిల్లి లోగొంతుకతో "ఒరేయ్ చూడ్రా..." అన్నాడు. తర్వాత ఆ అమ్మాయి వైపు తిరిగి, "వీడు నా క్లోజ్ ఫ్రెండ్ పృథ్వీ. నా బెస్ట్ ఫ్రెండ్... చాలా బుద్ధిమంతుడు..." ఓ కితాబులాంటిది యిచ్చి పెళ్లి కూతురికి పరిచయం చేసాడు.

పెళ్లి కూతురు పలు వరుస కనిపించేలా, టూత్‌పేస్ట్ అడ్వర్టయిజ్‌మెంట్ మోడల్‌లా నవ్వింది పలకరింపుగా... అంతే...

వెంటనే అటు పృథ్వీకి, యిటు పెళ్లి కూతురికి జలదరింపు...

"న... న... నమస్తే..." అంది తడబడుతూ.

"న... న... నమస్తే..." అన్నాడు పృథ్వీ కూడా తడబడుతూ–


"ఏంటీ... పెళ్లి కూతురికీ, పెళ్లి కొడుకు ఫ్రెండుకూ యిద్దరికీ నత్తి లాంటిదేమైనా వుందా? ఎవరో జోకారు, కానీ అది పట్టించు కోలేదు.

* * *

పెళ్లి చూపుల తతంగం పూర్తయ్యేక...

పెళ్లి కూతురు విడిగా పెళ్లి కొడుకుతో మాట్లాడాక వాళ్లకు వీడ్కోలు చెబుతూ, పృథ్వీ వైపు తిరిగి "ఉంటానన్నయ్య గారూ..." అంది తెలివిగా పెళ్లి కూతురు రస్య.

"అలాగే చెల్లెమ్మా..." అన్నాడు పృథ్వీ ఆప్యాయంగా.






క్యా నటనా హై!

ఒకరికి కళా ప్రపూర్ణ, మరొకరికి కళారత్న యివ్వొచ్చు. ఎందుకంటే...

* * *

ఆరునెలల క్రితం...

ఆఫీస్ పనిమీద మద్రాస్‌కు బయల్దేరాల్సి వచ్చి, సాయంత్రం సికింద్రాబాద్ స్టేషన్‌లో మద్రాస్ ఎక్స్‌ప్రెస్‌లో బయల్దేరాడు పృథ్వీ.

ఆఫీసు డబ్బులు కాబట్టి కూపేలో టికెట్ తీసుకున్నాడు. పైగా గిట్టుబాటు వ్యవహారం ఆఫీసు మంచి వర్క్అవుట్ అయింది. ఇద్దరు వుండే కూపే అది.

కూపేలో ఎక్కగానే మల్లెపూల వాసన ఒకేసారి గుబాళించే, గమ్మత్తయిన ఫీలింగ్‌ని కలిగించింది. ఓ అమ్మాయి... దీక్షగా పుస్తకం చదువుకుంటూ వుంది. ఆ భంగిమలో అద్భుతంగా వుంది. కట్టుకున్నది వైట్ కాటన్ చీరే అయినా... బావుంది. చెవులకి చిన్నటి టాప్స్, మెడలో సన్నటి చెయిన్... లోనెక్ జాకెట్... ఆమె వంగి దీక్షగా చదువుతున్నపుడు లోనెక్‌లో నుంచి కనిపించే ఆమె హైటెక్ అందాలు...

ఒళ్లంతా మైకం వచ్చి, రక్తం కుక్కర్ మీద మరిగించిన ఫీలింగ్. రైలు కూతేసింది.

క్షణాల్లో రైలు కదిలి... నిముషాల్లో వేగం పుంజుకుంది. రైలు యిక తన వేగం తగ్గదన్నట్టుగా ఊపందుకుని, స్పీడందుకుంది.

చెట్లూ, యిళ్లూ, ఊళ్లూ, స్టేషన్లూ అన్నీ దాటుతూ రైలు వెళ్తుంటే ఆ వాతావరణం ప్లెజంట్‌గా అనిపించింది.

పైగా చలికాలం.

చీకట్లు ముసురుతున్నాయి.

ఆకాశానికీ, భూమికీ మధ్య వేలాడుతున్న చీకటి పరదా... మొహాన్ని స్పృశిస్తూ చల్లటి గాలి...

రైలు వెళ్తూ చూపిస్తోన్న ప్రకృతి దృశ్యాలు కనువిందుగా ఉన్నాయి. కూపే డోర్ వేసాడు. వేసే ముందు ఆ అమ్మాయి రియాక్షన్ కోసం చూసాడు. దీక్షగా పుస్తకం చదువుకుంటూంది. ఆ అమ్మాయిని ముగ్గులోకి ఎలా దించాలో అర్థం కాలేదు. ఆలోచించి... చించి... చిన్నగా దగ్గి...

"ఎక్స్‌క్యూజ్‌మీ..." అన్నాడు.

ఆ అమ్మాయి తలెత్తింది.

"రాత్రి పది దాటుతోంది లైటు తీసేసాదా?"

"మీ ఇష్టం..." అంది ఆ అమ్మాయి.

"మీరు మద్రాస్ వరకూనా?"

"అవును... మీరు... "

"నేనూ మద్రాసే... ఆఫీసు పనిమీద..."

"నేను ట్రెయిన్ మీద లెండి. ఆ అమ్మాయి జోకేసింది. ఆ జోక్‌కి నవ్వకుండా వుండలేకపోయాడు పృథ్వీ. "మీకు సెన్సాఫ్ హ్యూమర్ ఎక్కువనుకుంటా?"

"అనుకోండి."

ఏం మాట్లాడాలో అర్థం కాలేదు.

చలిగాలి ఎక్కువవ్వడంతో విండోస్ క్లోజ్ చేసాడు.

"చలి ఎక్కువగా ఉంది కదూ..." అంది సూట్‌కేసులో నుంచి బ్లాంకెట్ తీసి.

"అవునవును... బ్లాంకెట్ తెచ్చుకోవడం మరిచిపోయేను..."

"అయ్యో... పోనీ ఈ బ్లాంకెట్ తీసుకోండి."

"భలేవారు... మరి మీకు...?"

"ఐడియా... ఇద్దరం ఒకే బ్లాంకెట్ కప్పుకోవచ్చు. యిది చాలా పెద్దది..."

అతనికి ఐడియా బ్లాంకెట్ చూడగానే రావడమే కాదు. తను ఆల్రెడీ బ్లాంకెట్ తెచ్చుకున్నాడు కూడా.

పక్కపక్కనే కూచొని బ్లాంకెట్ కప్పుకున్నారు. చలి ఎక్కువయింది.

"మిమ్మల్ని చేసుకోబోయే వ్యక్తి అదృష్టవంతుడు" అన్నాడు పృథ్వీ.

"నేనూ ఆ మాటే అంటే..." ఆ అమ్మాయి అంది.

"ఆ అదృష్టవంతులు మీరైతే బావుండుననుకుంటా..." అన్నాడు కాస్త దగ్గరకు జరిగి.

రైలు వేగానికి, మలుపులు తిరుగుతున్నప్పుడు వచ్చే కుదుపులకు ఒకరి శరీరం మరొకరికి తాకుతోంది. కరెంట్ పాస్ అయినట్టు... చిన్న షాక్.

పృథ్వీ చేయి ఆమె నడుం వంపును చేరింది. ఆమె అడ్డుపెట్టలేదు. అతను లంగా బొందును వెతుకుతున్నాడు. ఆమె అభ్యంతరం చెప్పలేదు. ఆమె బ్లౌజ్ మీదికి చేయేసాడు. అది తప్పని వారించలేదు.

ఇద్దరి మధ్య దూరం తరిగింది.

ఇద్దరి గుండెల్లో వేగం పెరిగింది.

బ్లాంకెట్‌లో వున్న శరీరాల మీద బట్టలు కూపేలో ఓ మూల పడ్డాయి.

బ్లాంకెట్ లోపల రెండు అనచ్ఛాదిత శరీరాలు వేడి నిట్టూర్పుతుంటే శృంగార యుద్ధం



## ఐశ్వర్యారాయ్‌ని పిండేస్తున్న సల్మాన్

ఎంత మాజీ ప్రపంచ సుందరి ఐతే మాత్రం తాను మనిషేగా. ఉప్పూకారం తింటున్నంత కాలం శరీరావసరాలు తప్పేవి కాదు కదా. అందుకే బాలీవుడ్ హీరోల్లో బాగా దమ్మున్న సల్మాన్ ఖాన్‌ని ఎంచుకుంది. ఇక సల్మాన్ మాత్రం తక్కువ తిన్నాడా. వచ్చిందే అవకాశం అని రాత్రీపగలూ తేడా లేకుండా పిండిపారేస్తున్నాడట. బహుశా ఆ కృతజ్ఞతా భావంతోనే తన రాబోయే సినిమాలన్నింటికీ ఐశ్వర్యనే రికమెండ్ చేస్తున్నాడు కూడా.

మొదలెట్టారు.

అతను వేగంగా కదులుతూ, ఆమెను ఆక్రమించుకుంటూ, ఆమెలోని అందాలను ఉతికి ఆరేస్తూ...

క్షణాలు... నిమిషాలైపోయాయి.

అంత చలిలోనూ అతని మొహమంతా స్వేదం.

అతను అలసిపోతూ కూడా రెచ్చిపోతున్నాడు. ఆమె అతడ్ని అలసిపోనివ్వకుండా రెచ్చగొడుతూ వుంది.

ఓ చీకటి తప్పు... చలి కౌగిలిలో ఒదిగిపోయింది.

* * *

తెలవారుతోంది.

ఆమె లేచి బట్టలు వేసుకుంది.

అతను ఆమె నుదురు మీద ముద్దు పెట్టుకొని, "థాంక్యూ... డియర్... ఇది నా అడ్రస్... హైదరాబాద్ వెళ్లగానే మా పెద్దవాళ్లతో మాట్లాడి... ఈ పెళ్లికి ఒప్పిస్తాను. సెకండ్‌నైట్ పెళ్లయ్యాక...." అతను కన్నుగీటి అన్నాడు విజిటింగ్ కార్డు ఆమె చేతిలో పెట్టి.

"థాంక్స్ నేను కూడా చెప్పాలి. ఇది నా ఫోన్ నెంబర్, పని అయిపోగానే యింటికోసారి ఫోన్ చేసి వచ్చేయండి. ఈలోగా నాన్నవాళ్లతో చెప్పి పెడతాను" అంది.

రైలు మద్రాస్ సెంట్రల్ స్టేషన్‌లో ఆగింది. ఇద్దరూ వీడ్కోలు చెప్పుకున్నారు.

అతను ఆటో ఎక్కాడు.

ఆమె తండ్రి పంపించే కారుకోసం ఎదురు చూస్తోంది. ఆటో ముందుకు కదలగానే, ఆమె యిచ్చిన విజిటింగ్ కార్డును చించేసి బయటకు గిరాటేసి..." పూర్ గాళ్... ఏదో కాస్త పొగిడేసి, కాస్త టెంప్టింగ్ చేయగానే ఒళ్లో వాలి... తనువు అప్పగించగానే పెళ్లి చేసుకోవటమా? అలా అయితే ఈ పాటికి తనకి ఎన్ని పెళ్ళిళ్ళు అయ్యేవి? మళ్లా ఆ అమ్మాయి కనిపించినా మొహం చూపించను. చూపించినా గుర్తుపట్టనట్టే వుంటాను" అనుకున్నాడు పృథ్వీ.

* * *

కారు స్టేషన్‌కు వచ్చింది.

కారులో కూచోన్న రస్య పృథ్వి యిచ్చిన విజిటింగ్ కార్డ్ చూసి ఏదో కాస్త టెంప్ట్ అయి, సరదాగా ఒక్క రాత్రి కమిటవ్వగానే, ఆఫ్ట్రాల్ నావెల పాకెట్ మనీ అంత శాలరీ కూడా లేని అతడ్ని తను పెళ్లి చేసుకోవడమా? సాయంత్రం ఫోన్ చేసినా రాంగ్ నెంబర్ అని ఫోన్ పెట్టేస్తే సరి... ఇడియట్... అనుకుంటూ ముక్కలు ముక్కలుగా చించి బయటకు గిరాటేసింది.

* * *

ఆలోచనల్లోంచి బయటపడ్డాడు పృథ్వీ.

ఆరోజు తను టెంప్ట్ చేయగానే కమిటై, ఆ తర్వాత తను భయపడినట్టు తనను కలవకుండా వున్న అమ్మాయే తన ఫ్రెండ్‌కు కాబోయే భార్య అని తెలిసింది.

అయినా అతను తేలు కుట్టిన దొంగే అయ్యాడు. వరుసలతో ఆమె తనని ఏమార్చినప్పుడు, తను గుర్తు పట్టినట్టు వున్నా తనకే నష్టం అని.

ఆరోజు ట్రెయిన్‌లో తనకు 'ఆ సుఖం' యిచ్చిన మనిషి తన భర్త స్నేహితుడే అని తెలిసినా, అతనూ తనని గుర్తు పట్టనట్టు నటించాడు కాబట్టి... పైగా చెల్లెలు సెంటిమెంట్ బాగా పండించాడు కాబట్టి, తనకదే చాలమకొని తేలు కుట్టిన దొంగలా వుండిపోయింది.

మొత్తానికి ఇద్దరూ తేలుకుట్టిన దొంగలే!

## ఆరోగ్యంగా ఉండాలంటే!

* మెడిటేషన్, యోగా తప్పనిసరి.
* కొన్ని గంటల వ్యాయామం.
* వేళకి భోజనం
* మంచి అలవాట్లు
* హాయిగా నవ్వగలగటం
* టెన్షన్ తగ్గించుకోవటం
* తాగుడు, సిగరెట్లకి దూరంగా ఉండాలి.
* కాఫీ కూడా తక్కువ సార్లె తీసుకోవటం
* ఎక్కువ మంచి నీళ్లు తాగటం
* రోజుకు గ్లాసయినా జ్యూస్ తీసుకోవటం
* వేళకు భోజనం చేయగలగే అవకాశం లేకపోతే కనీసం పచ్చి పాలయినా తాగేయటం.
* పండ్లు ఎక్కువగా తినటం.
* క్రమశిక్షణతో కూడిన జీవితం గడపటం.

